# కవల పిల్లలు

అనగా అనగా ఒక రాజు. ఆ రాజుకి లేక లేక ఒక కొడుకు పుట్టాడు.

అనగా అనగా ఒక కవి. ఆ కవికి లేక లేక ఒక కథ పుట్టింది.

బాజా భజంత్రీలతో బోలెడు గోలగా పండుగ చేశాడు రాజు.

బోలెడు రంగులతో బాజాకోటి, బాకా ఊది బజారుకి వచ్చింది—కవికి పుట్టిన కథని, అచ్చుకొట్టిన పత్రిక.

★

మగువాడు రాజు మారు వేషంలో ఊళ్ళోకి వెళ్ళాడు—ప్రజాభిప్రాయం విన డానికి. ప్రజల్లో ఒకడిని పలకరించాడు.

రా: రాజు గారికి కొడుకు పుట్టాడు.

ఒ: అయితే యిప్పుడేం చెయ్యమంటావు?

రా: నిన్న నేం చేశావు?

ఒ: నిన్న చప్పట్లు కొట్టాను.

రా: ఇవాళా కొట్టు.

ఒ: ఇదే పనేమిటోయ్ నాకు? అయినా నిన్న విషయం వేరు. నిన్న రాజు గారు ఉపన్యసించారు. అవీ ఇవీ పంచారు. బాజా వాయించారు. తిలకం నాట్యమాడింది.

రా: అయితే నీ చప్పట్లు రాజు గారి కొడుక్కి కాదా?

ఒ: కాదు. బొత్తిగా కాదు. సుతరామూ కాదు. అయినా కొడుకుని ఎందుకు కంటం లేదు? అదీ కాక మధ్య నాకేం జరిగిందయ్యా!

★

మర్నాడు ఫుల్లిహాం చొక్కా వేసుకుని బజారున పడ్డాడు కవి. ప్రజ పని తొందరలో వుంది. ఇంకా ఎవడూ కవిని గుర్తుపట్టలేదు.

సూరయ్యగారు కూరలు కొనుక్కుని ఇంటికి వెళ్తున్నారు.

క: సూరయ్య గారూ!....సూరా....నమస్తే

సూ: నమస్కారం....ఊఁ....ఊహుఁ.... నువ్వా? ఏదో కథ రాసినట్టున్నావే!

క: ఆఁ ఆఁ! రాశానండి....ఎలా ఉందంటారు?

సూ: ఊఁ....ఊహుఁ....ఊఁ.... అయితే నువ్వు కథలుకూడా రాస్తా వన్నమాట.

క: చిత్తం, నేను కవితలు 'కూడా' రాయగలనండి. కథలు 'మాత్రమే' రాసాను. ఆ మాట కొస్తే కథలే రాస్తాను. ఇదే తొలి కథ.

సూ: ఊఁ....ఊహూఁ....ఊఁ....బాగుంది డబ్బేమైనా ఇస్తారూ?

క: ఆఁ. ఇస్తారనే విన్నానండి.

సూ: ఏ మాత్రం ఇస్తారో!

క: ఏమో! ఏమాత్రం ఇస్తారో!

సూ: ముందు అది మానుకోవద్దటయ్యా? ఉహూ పని గట్టుకుని పరాయి వెధవలమీద కథలు రాసేసి వాళ్ళని ఉద్ధరించి పారేస్తే నీకేం ఒరిగినట్టు? రాసేది నువ్వూను, బాగుపడేది వాళ్ళూనా?

కవి: పోనీలెండి కానీ, కథ ఎలా వుందంటారు, అసలు?

సూ: కథ కేంగాని డబ్బు సంగతి ముందర కట్టుదిట్టం చేసుగో. మా కాపూ—అదేదో తేల్చుగుని నాలుగురాళ్ళు గిట్టేదిగినా అయితే నాతో చెప్పు.

## శ్రీ గోవిందరాజు శ్రీనివాసమూర్తి

క: నాలుగ్గాకపోతే రెండేనాయెగానీ. పత్రిక కొన్నారుగదా—నా కథ ఎలావుందో సెలవియ్యండి ముందు.

సూ: కథలకోసం పత్రిక కొంటామయ్యా? కొనగానే చదివెయ్యడానికి! ...ఏదో ఆ సినిమా బొమ్మ ఉంటుందనో....ఫలానా రాఘవ గారి వ్యాసం ఉందనో గాని. అది సరే గానీ ఆ డబ్బు సంగతేమిటో—ఎంతిస్తారో కనుక్కుని నాకు కబురంపడు. నీ కథకి బ్రహ్మాండమయిన ప్లాటు చెబుతాను. ఎక్కడదాకానో ఎందుకని? నా స్వీయచరిత్ర లేదూ? అదే ఒక పెద్ద నవలకు ప్లాటు. ఏదో మంచి అగ్లో వుగ్గో గిట్టాలి గానీ, ఊరికే అర్థంమయిన వాళ్ళ కష్టాలూ, కథలూ రాసేసి వాళ్ళని ఉద్ధరించి పారెయ్యడం ఎందుకని....వస్తా—పనుంది.

★

రాజు గారు ఇంకొకడిని పిలిచారు

రా: రాజు గారికి కొడుకు పుట్టాడు.

ఇం: ఉద్ధరించాడు!

రా: ఏం, నీకు నచ్చలేదా?

ఇం: నాకు నచ్చడం గొడవెందుకోయ్, భగవాన్లూ! ఓ పక్క కొంపలంటుకు పోతూ ఉంటే!

రా: ఏ పక్క?

ఇం: మన తూరుపురాజ్యాన ఊరు అట్టుడికినట్టుడికి పోతోంది తెలుసా?

రా: ఏం? వాళ్ళకీ, మనకీ జగడం లేదుగా!

ఇం: తెల్లారేసరికి జగడం రాకపోతే చూడు! ఓ పక్క, ఆ వూరి రాజుకి మొన్ననే కొడుకుపుట్టి కూచున్నాడాయె! మన రాజుకి కూతురు పుడితే చేసుకుందామని ఆ పెద్దమనిషి ముచ్చటపడి పోతూవుంటే—మంచీ చెడ్డా లేకండా, రవ్వంత మొహమాటమైనా లేకండా తగుదునమ్మా అని ఇలాగాడు కొడుకుని కంటాడూ!

రా: బాగుంది! ఇతనేం కనికొద్దీ కన్నాడా ఏం?

ఇం: కనిగాకపోతే మనకేవిటయ్యా? పొరుగురాజు ఉద్దేశం తెలిసివుండి, తన కూతుర్ని ఇవ్వాలొస్తుందేమోనని కొడుకుని గంటే, కనిగాక ఇంకేవిటయ్యా అంట.... ఆయనగారు మండిపడి పోతున్నాడు. ఇలా తీరి కూర్చుని తగాదా తెచ్చుకుంటే బాగుపడదు మనరాజు....అయినా పోదూ—అదే కూతురైతే ఎంత ముచ్చటా, ఎంత ముచ్చటా! అసలా తీరే వేరు.

రా: ఇప్పుడింకేం చేస్తాడులే పాపం!

ఇం: పాపం లేదు, గీపం లేదు. తక్షణం ఒక కూతుర్ని కని పారెయ్యాలి. లేకపోతే నావంటివాడి కూతుర్ని పెంపకం తెచ్చుకోవాలి. అదే ప్రజాభిమతం.

రా: ప్రజ లెవరు?

ఇం: నేను చాలనూ?

★

రైలు దిగి ఇంటికి తిరిగి వస్తున్న రంగధాముడు సరాసరి కవిమీద వాలాడు

కవి: ఏరా! రంగధామా! నా కథ చూశావా?

రం: ఆ! ట్రాజెడీ కథేనా? చూశాను. చదివాను. ఏడిచాను.

కవి: ఏడు పెందుకని? ఏం నచ్చలేదా?

రం: ఒకటే ఏడుపు వెక్కి వెక్కి ఏడుస్తున్నా....నువ్వు బాగుపడవు. కాకపోతే పెట్టినలా తూర్పార పడతావా?

కవి: ....నేను రాసింది సెట్టి కథ కాదు గుమాస్తా కథ.

రం: అదే అదే. సెట్టి ధుమ ధుమ లాడి పోతున్నాడు—ఆ గుమాస్తా కథ చదివే—

కవి: రామరామా! సెట్టి కెందుకు కోపం? నేను సెట్టి పేరేనా ఎత్తలేదే అందులో!—

రం: తిమ్మన్న పేరు వేరే చెప్పాలా ఏమిటినీ గుమాస్తా మాడి ఛస్తున్నాడూ, వాడి పెళ్ళాం బిడ్డలు అలో మంటున్నారూ అంటే ఆ ఊసు ఎవడి దన్నట్టు?

కవి: బాప్పుంటిరా! బజారు తిరుగుతుంటే నే నేం చెయ్యను—అయినా వాడికన్నా నా కేం వాడి బజారు తిరుగుతున్నట్టుంది.... అసలూ.... నే ననుకున్న దది కాదు.

రం: నువ్వూ నేనూ అనుకునే దెవడికి కావాలోయ్! ప్రజలు ఏమనుకుంటున్నా రన్న దానిమీద సెట్టి ఏమనుకుంటాడూ—అ నేది కావాలి. సెట్టికి డబ్బుంది. బలగం ఉంది. బాగుపడవు జాగ్రత్త!

కవి: సుడికి పోతే మానె గానీ, సెట్టి సంగతి అలా ఉంచి అసలు నా కథ ఎలా వుందో చెబుదూ.

రం: చెడేవాడికి బాగుచేసే దెవరన్నా రా—నీ ఖర్మం.... కాని ముందు ముందు జీవితంలో దెబ్బ తింటావు.

కవి: సరేలేరా—ఇప్పుడు ఇంకేం చేస్తాంలే గానీ.......

రం: అదికాదీ—అలా దారికి రా—నే చెప్తాగా ఏం చెయ్యాలో—ఏం లేదు. ఒకటే చిట్కా... ఓ పత్రికలో 'కిందటి వారం కథ తాలూకు ఉపసంహారం' అని వేసెయ్. ఈ వారం చచ్చిపోయిన గుమాస్తా మళ్ళీ ఎలాగో బతికేసట్టూ—ఏది, చూశావా—ఆ పైన అతి గాడికి లాటరీ డబ్బో, వాగ సర్దారూ కలిసొచ్చినట్టూ, ఆ పైన వాళ్ళంతా సుఖంగా వున్నట్టూ రాసెయ్....ఇదుగో లేకపోతే—అంతేందుకు? ఇంకోపని చెయ్యి. ఓ పలానా సెట్టి గుండె కరిగిపోయిన ఫలితంగా అతనే వాళ్ళకి పోషణ డబ్బిచ్చాడని రాసెయ్. గొడవే లేదు. కథ కామెడీ అయినట్టూ వుంటుంది. మనవాడూ సంతోషిస్తాడు. బహూం పరం సాధించిన వాడవవుతావు.

కవి: పరం ఇప్పటిప్పుడే సాధించదల్చుకోలేదు. కాని నా కిప్పుడు కాస్త మంచినీళ్ళు దాహం పుచ్చుకుని, ఒక్క గుడియ నిద్రపో— [illegible]

రం: నాకేం! నీ ఖర్మం—అనక నన్ను నాడు ఊరు...ఓ మూల ఎవడి ఏడుపు వాడు స్వంతానికి ఏడవలేక ఛస్తుంటే, మధ్యన నీ కథలో గుమాస్తాకోసం ఎవ డేడవగలడోయ్!



"సూరయ్యగారూ! మాట" అన్నాడు కవిగారు

కవి: నేనే.

★

రాజు మరొకడిని పిలిచాడు.

రా: రాజుగారికి కూతురు పుట్టింది.

మరొకడు: ఆ! ఎంత మాట! కొడుకన్నారు గా రటయ్యా!

రా: అవ్వ! కూతురే అన్నారు. శుద్ధ కూతురు. నేను అక్కడినించే గా వస్తున్నాను.

మ: పోనీ నీ యిల్లు బంగారంగానూ.... కొడుకనుకొన్నాను సుమా!

రా: ఏం కూతురయితే పుట్టి మునిగిందా?

మ: ఎవ రన్నారంటిట్టయ్యా కూతురు? రేపో మాపో ఓ అయ్యని పెళ్ళాడి, మన్నాడు సింగుడి వెంట పోయేదేగా! పట్టాలేలి మనిష్ని ఉద్ధరిస్తుందా ఏవన్నానా! హూ! అదే కొడుకు

(మిగతా 68 వ పేజీలో)